క్లుప్తంగా

కోనేటిపురానికి మంత్రి నాగార్జున రాక నేడు

భట్టిప్రోలు: ఐలవరం-1, కోనేటిపురం గ్రామ సచివాలయాల పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష క్యాంప్‌లు జరుగుతాయని ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కోనేటిపురంలో క్యాంప్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పాల్గొంటారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు(నాని), పేర్కొన్నారు.

మూగజీవాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



రేపల్లె రూరల్: మూగజీవాల ఆరోగ్యంపై పెంపకందారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల పశువైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ప్రపంచ సంక్రమిత వ్యాధుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని తుమ్మల పశు వైద్యశాలలో గురువారం ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. పశువులకు ఏ మాత్రం అనారోగ్యం కలిగిన వెంటనే పశు వైద్యుడిని సంప్రదించి, చికిత్స అందించాలన్నారు. పశువుల నుంచి మానవుడికి కొన్ని రకాల వ్యాధులు వ్యాప్తి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. పశువులను నిరంతరం ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా రక్షిస్తే పరిసరాలు, మానవుడు రక్షించబడుతారన్నారు. ఇంట్లో పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పశువుల నుంచి మానవులకు సంక్రమించే వ్యాధులను తెలియజేసి వాటి నిర్మూలనకు, అవి సంక్రమించకుండా ఉండే జాగ్రత్తలను వివరించారు. అనంతరం గ్రామంలో పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలను అందించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా బొబ్బర్లంక పశువైద్య కేంద్రంలో వైద్యులు పి.మీనాక్షిదేవి కుక్కలకు టీకాలు వేశారు.

ఆర్థిక లావాదేవీల్లో వీఓఏల జోక్యం తగదు



భట్టిప్రోలు: స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ ప్రాంగణంలో మండల సమాఖ్య కార్యనిర్వాహక సమావేశం గురువారం జరిగింది. అధ్యక్షురాలు కర్రా స్వరాజ్యలక్ష్మి, ముఖ్య అతిథిగా విచ్చేసిన రేపల్లె క్లస్టర్ ఏరియా కో-ఆర్డినేటర్ పి.రమాదేవి మాట్లాడుతూ.. స్త్రీ నిధి, సీఐఎఫ్, వీఆర్ఎఫ్‌లకు సంబంధించి ఆర్థిక కార్యకలాపాల్లో వీవోఏలు ప్రత్యక్ష, పరోక్ష జోక్యం చేసుకోరాదని హెచ్చరించారు. అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పరిధిలో ఉన్న మోడల్, పైలెట్ మండలాల్లో భట్టిప్రోలు కూడా ఒకటని తెలిపారు. జగనన్న పాలవెల్లువకు సంబంధించి.. పది గ్రామాలైన వెల్లటూరు, భట్టిప్రోలు, అద్దేపల్లి, ఓలేరు, పెదలంక, గొరిగపూడి, సూరేపల్లి, పల్లెకోన, పెదపులివర్రు, కోనేటిపురంలో గ్రామానికి 50 మంది మహిళా పాడి రైతులను గుర్తించి, వారికి గేదెలను ఇప్పించాలని చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వ్యక్తిగత గుర్తింపు కార్డులు ఆయా గ్రామాల యానిమేటర్ల ద్వారా అన్ని గ్రామాలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీసీలు రజని, సాంబయ్య, అనోకు, మండల సమాఖ్య కోశాధికారి చిలకా సామ్రాజ్యం, అకౌంటెంట్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

పిట్టలవానిపాలెం(కర్లపాలెం): ప్రభుత్వ అనుమతులు ఉన్న నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని తహసీల్దార్ కవిత స్పష్టం చేశారు. పిట్టలవానిపాలెంలో విత్తన దుకాణాలను గురువారం తహసీల్దార్ కవిత, ఏవో సత్యానంద్ తనిఖీ చేశారు. ప్రభుత్వం సర్టిఫై చేసిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని తహసీల్దార్ వ్యాపారులను ఆదేశించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని చెప్పారు. విత్తనాలను తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

'జగనన్న సురక్ష'తో ప్రజలకు మేలు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున

కొల్లూరు: అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. గురువారం గాజుల్లంకలో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసిన సమయంలో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా చూశారన్నారు. వారి కష్టాలను గట్టెక్కించడానికి పాటుపడుతున్నారని, ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. వృద్ధులు, వికలాంగులు పింఛన్ల కోసం పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి వలంటీర్ల ద్వారా ఇంటికే పింఛను సొమ్ము పంపడం దగ్గర నుంచి, ఎటువంటి అక్రమాలు, అవినీతికి తావుండరాదన్న ధ్యేయంతో లబ్ధిదారుల ఖాతాల్లోనే సంక్షేమ పథకాల సొమ్ము జమయ్యేలా దేశంలోనే ఆదర్శవంతమైన పరిపాలనకు నాంది పలికిన ఘనత సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తొచ్చే గత రాజకీయ పార్టీలకు పూర్తి విరుద్ధంగా, అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నిరంతరం ప్రజా సమస్యలపై దృష్టి సారించి, వారి ఇళ్లకు వెళ్లి సమస్యలు పరిష్కరించేలా ఎమ్మెల్యేలను కూడా సంసిద్ధులను చేస్తూ ప్రజాపక్ష సీఎంగా ఎనలేని కీర్తి గడించారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మేలు చేస్తున్న తరహాలో చంద్రబాబు ఎన్నటికీ చేయబోలేడన్న విషయాన్ని ప్రతి ఒకరూ గుర్తించాలన్నారు. గాజుల్లంకలో 50 ఏళ్లకు పైబడి ఉన్న జమిందారి, హెచ్‌ఓ భూములకు శాశ్వత పట్టాల పంపిణీకి కట్టుబడి ఉన్నానని, లంక గ్రామాల రైతులకు మేలు చేసేవరకు తాను విశ్రమించనన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందలేని వారికి పథకాలు అందించాలన్న సదుద్దేశ్యంతో జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. 440 మంది లబ్ధిదారులకు వివిధ ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. పెసర్లంకలో జరిగిన కార్యక్రమంలో 353 మందికి ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సనక వెంకట్రావు, గొల్లపూడి వెంకటసుబ్బారావు, వైఎస్



గాజుల్లంక జగనన్న సురక్ష శిబిరంలో ధృవీకరణ పత్రం అందజేస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ బావిరెడ్డి వెంకట్రామయ్య, అమిరిశెట్టి శ్రీధర్, సుగ్గున అశోక్‌కుమార్, ప్రత్యేకాధికారులు రమణ, రామదాసు, తహసీల్దార్ ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఐ. సత్యనారాయణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి అయిల సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు కమ్మెల సాంబశివరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష

నిజాంపట్నం: సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీటీసీ సభ్యుడు మోపిదేవి హరనాథబాబు తెలిపారు. మండలంలోని కూచినపూడి, గరువుపాలెం గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరనాథబాబు పలు అర్జీదారులకు సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, నల్లపాటి రామయ్య, బండారు రామారావు, సర్పంచ్ భేతపూడి రాజేశ్వరి, ఎంపీడీవో నాగలక్ష్మీ, మండల స్పెషల్ ఆఫీసర్ డి.చంద్రశేఖర్, తహసీల్దార్ కె.నెహ్రూబాబు, సచివాలయ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ధి

నగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నట్లు ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య చెప్పారు. కారంకివారి పాలెం, మంత్రిపాలెం గ్రామాల్లో గురువారం జరిగిన జగనన్న సురక్ష శిబిరాల్లో ఎంపీపీ పాల్గొన్నారు. లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దారు ఎం శ్రీనివసరావు, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నిజాంపట్నం: మాట్లాడుతున్న హరనాథబాబు



నగరం: ధృవీకరణ పత్రం అందజేస్తున్న ఎంపీపీ

నేడు 'జగనన్న సురక్ష' శిబిరాలకు ఎమ్మెల్యే రాక

కర్లపాలెం: మండల పరిధిలోని దమ్మనవారిపాలెం, పెదపులుగువారిపాలెం గ్రామ సచివాలయాల వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేస్తారని కర్లపాలెం ఎంపీడీవో, డీపీవో దాసరి రాంబాబు గురువారం ప్రకటనలో తెలిపారు.

చేనేత కార్మికులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలి

చేనేత కార్మికులకు వృత్తి నైపుణ్య శిక్షణ ప్రారంభం

భట్టిప్రోలు: చేనేత కార్మికుల జీవన, వృత్తి నైపుణ్యాలు, ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వీవర్స్ సర్వీస్ సెంటర్ (చేనేత సేవా కేంద్రం) అసిస్టెంట్ డైరెక్టర్ అనీల్ సాహు తెలిపారు. భట్టిప్రోలులో జెండా చెట్టు సమీపంలో ఖాదీ సెంటర్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు నైపుణ్యం పెంపొందించేందుకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అనీల్ సాహు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో చేనేత కార్మికులకు కొత్త డిజైన్లు తీర్చిదిద్దటంలో మెళుకువలు నేర్పించేందుకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తద్వారా చేనేత కార్మికులు ఆర్థికాభివృద్ధి సాధించగలరని పేర్కొన్నారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్‌కు రోజువారి వేతనం కింద రూ. 800, అసిస్టెంట్ మాస్టర్‌కు రూ. 400లు, శిక్షణ దారులకు రూ. 300లు అందజేయడం జరుగుతుందన్నారు. శిక్షణదారులు తప్పనిసరిగా 80 శాతం హాజరు ఉండాలని పేర్కొన్నారు. 45 రోజుల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో 20 మంది శిక్షణకు హాజరు కానున్నట్లు చెప్పారు. శిక్షణదారులకు మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్‌లూమ్ అసిస్టెంట్ డైరెక్టర్ వీరవల్లి వనజ, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఉమామహేశ్వరరావు, కనగాల వీవర్స్ సొసైటీ అధ్యక్షులు రాచాబత్తుని లక్ష్మి నర్సు, క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ పి. బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



శిక్షణదారులకు మెటీరియల్ అందజేస్తున్న ఏడీ అనిల్ సాహు, అసిస్టెంట్ డైరెక్టర్ వనజ

వివాదంగా మారిన ఆక్రమణల తొలగింపు

ఆందోళనకు దిగిన బాధిత మహిళ

బాపట్లటౌన్ : పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్‌లో ఆక్రమణల తొలగింపు గురువారం వివాదంగా మారింది. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని దుకాణాలు ఏర్పాటుచేసుకున్న చేగూడి మెర్సి వాటిని అద్దెకు ఇచ్చి వచ్చిన సొమ్ముతో జీవనం సాగిస్తున్నారు. పట్టణంలోని డ్రైనేజీ, బస్‌షెల్టర్ నిర్మాణంకోసం స్థలం అవసరం ఉండటంతో గురువారం ఉదయం మున్సిపల్ అధికారులు అడ్డుగా ఉన్న షాపులను తొలగించే ప్రయత్నం చేశారు. తమ షాపులను తొలగిస్తే ఊరుకునేది లేదంటూ సదరు మహిళ కుటుంబ సభ్యులతో ఆందోళనకు దిగింది. తొలగింపునకు వచ్చిన అధికారులు, సిబ్బందిని తొలగించడానికి వీల్లేదంటూ అడ్డుకుంది. ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు ఆక్రమణలు తొలగించారు. మున్సిపల్ అధికారులు ఇష్టానుసారంగా తమ షాపులను కూల్చారంటూ చేగూడి మెర్సి ఆరోపించింది. దీనిపై మున్సిపల్ కమిషనర్‌ను వివరణ కోరగా మున్సిపల్ స్థలాన్ని డ్రైనేజీ పనుల నిమిత్తం తొలగిస్తే కొందరు కావాలని ఆందోళన చేస్తున్నారని చెప్పారు.

బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం



బాపట్ల అర్బన్: జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



వేమూరు: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి, నినాదాలు చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

రేపల్లె రూరల్: బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని జగ్జీవన్‌రామ్ విగ్రహ సాధన కమిటీ అధ్యక్షుడు చందోలు దేవదాసు అన్నారు. గురువారం జగ్జీవన్‌రామ్ వర్ధంతిని స్థానిక బస్టాండ్ సెంటరులో ఆయన విగ్రహం వద్ద నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. భారత ఉప ప్రధానిగా, దేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా అనేక పదవులు అలంకరించారని, గొప్ప పరిపాలనాదక్షుడిగా ఆయన సేవలు ఎనలేనివన్నారు. కమిటీ సభ్యులు జూలకంటి బుజ్జిబాబు, దున్నా రాబర్ట్, అద్దేపల్లి వెంకటస్వామి, రవి, సామియేలు, కోటేశ్వరరావు, నాగలక్ష్మి పాల్గొన్నారు.

రాచూరులో జగ్జీవన్ రామ్ వర్ధంతి

రాచూరు(భట్టిప్రోలు): బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని రాచూరులో గురువారం గ్రామ ఉప సర్పంచ్ చిల్కా రత్నబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

అమర్తలూరు(వేమూరు): అమర్తలూరు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. సర్పంచ్ దేవర కొండ రాము ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దార్శనికుడు బాబు జగ్జీవన్‌రామ్

బాపట్ల అర్బన్: బడుగు, బలహీన వర్గాలు ఆశాజ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అని ఏబీఎం ప్రాపర్టీస్ ప్రొడక్షన్ కమిటీ అధ్యక్షుడు జాన్ ప్రసన్న బాబురావు అన్నారు. పట్టణంలోని ఏబీఎం హై స్కూల్లో గురువారం బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ రాజేష్, కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ బక్క రోశయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దోనేపూడి రవి, జి.సుగంధర్, డేవిడ్, రాంబాబు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

వేమూరు: బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా గ్రేస్ ఫౌండేషన్ యూత్ అధ్యక్షుడు పచ్చిగళ్ల అనిల్ కుమార్ సోమవారం వేమూరు బస్టాండ్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. యన్నం సురేష్, కూచిపూడి వినయ్, వెలిచర్ల సురేష్, రావూరి బాబి, కార్తీక్, అదాము, నాగార్జున, అత్తోట బాబి, పులి ప్రశాంతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి సన్మానం



బద్రి నారాయణను సన్మానించిన తోటి ఉపాధ్యాయులు

జంపని(వేమూరు): ప్రధానోపాధ్యాయుడిగా ఉద్యోగోన్నతి పొందిన జంపని జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బద్రి నారాయణను హెచ్‌ఎం పీఎస్ స్వామి గురువారం సన్మానించారు. నగరం మండలంలోని పెద్దవరం జెడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా బద్రినారాయణ వెళ్లినట్లు తెలిపారు. గణిత ఉపాధ్యాయుడిగా, ఇన్‌చార్జ్ హెచ్‌ఎంగా ఆయన సేవలనుకొనియాడారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల మావూరమ్మ కొలుపులు ప్రారంభం



కొలుపులలో పాల్గొన్న భక్తులు

కర్లపాలెం: దమ్మనవారిపాలెంలో మాడసానివారి ఇలవేల్పు బాల మావూరమ్మ అమ్మవారి కొలుపులు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి విగ్రహాలకు, పావడి, వీరకత్తులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయం ముందు రంగవల్లులతో తీర్చిదిద్దిన అమ్మవారి ప్రతిరూపం అందరినీ ఆకర్షించింది.

ద్విచక్ర వాహనదారుడిని ఢీకొట్టిన కారు



రోడ్డుపై పడిపోయిన ద్విచక్ర వాహనదారుడు శ్రీనివాసరెడ్డి

చెరుకుపల్లి: ఒకే మార్గంలో వస్తున్న ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో వాహన దారుడికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. రాంబొట్లపాలెం పంచాయతీ పగడవారి పాలేనికి చెందిన ఆట్ల శ్రీనివాసరెడ్డి కావూరు వైపు నుంచి చెరుకుపల్లి వస్తున్నాడు. ఆరుంబాక పంచాయతీ పరిధిలో జాతీయ రహదారిలో పెట్రోల్ బంకుకు వెళ్లే క్రమంలో చెరుకుపల్లి వైపు వస్తున్న కారు ద్విచక్ర వాహనానికి ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారుడు శ్రీనివాసరెడ్డి కింద పడిపోయాడు. దీంతో అతడి తలకు, శరీరంపై గాయాలయ్యాయి. స్థానికులు ప్రభుత్వ వైద్యశాలకు అతనిని తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి వివరాలు సేకరించారు.

ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

కొల్లూరు: రహదారి అంచున నిలబడి ఉన్న వ్యక్తి.. ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల మేరకు.. దోనేపూడిలోని రోడ్డులో లంక ఏసుబాబు అనే వ్యక్తి రోడ్డు మార్జిన్‌లో నిల్చుని తెలిసిన వారితో మాట్లాడుతున్నాడు. వెల్లటూరు వైపు నుంచి మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చిన ఓ వ్యక్తి ఏసుబాబును, నందిపాక రమేష్ అనే ఇద్దరినీ ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఏసుబాబు కాలు విరిగి, తీవ్ర గాయాలయ్యాయి. రమేష్‌కు స్వల్పంగా గాయపడ్డాడు. ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనదారుడిని స్థానికులు పట్టుకుని, కొల్లూరు పోలీసులకు అప్పగించారు. ఏసుబాబును తెనాలి వైద్యశాలకు తరలించారు.

బంగారు 'బాపట్ల'గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కోన రఘుపతి
- 'జగనన్న సురక్ష'తో పరిపాలన వ్యవస్థ ఇంటి వద్దకే: కలెక్టర్ రంజిత్ బాషా



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల: బాపట్లను బంగారు జిల్లాగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని బాపట్ల శాసనసభ్యుడు కోన రఘుపతి తెలిపారు. జగనన్న సురక్ష శిబిరం స్థానిక కంకటపాలెం శుభం కల్యాణ మండపంలో గురువారం జరిగింది. ఎమ్మెల్యే కోన రఘుపతి, కలెక్టర్ పి.రంజిత్ బాషా చేతుల మీదుగా 884 సర్టిఫికెట్ లను అర్జీదారులకు అందజేశారు. తదుపరి అమ్మఒడి పథకం కింద మండలంలోని 5,944 మంది లబ్ధిదారులకు రూ.8.9 కోట్ల నగదును చెక్కు రూపంలో పంపిణీ చేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు, అందుతున్న సేవలపై ఆరాతీశారు. ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు ఆయన పరిష్కార మార్గం చూపారు. బాపట్ల జిల్లా అన్ని వనరులతో అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని శాసనసభ్యులు కోన తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలిచిందని, జవాబుదారితనంతో పాలన సాగిస్తోందన్నారు. గడిచిన నాలుగేళ్లలో కంకటపాలెం గ్రామంలోని ప్రజలకు రూ.16 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు.

'జగనన్న సురక్ష'తో పరిపాలన వ్యవస్థ ఇంటి వద్దకే: జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

జగనన్న సురక్ష కార్యక్రమంతో పరిపాలన వ్యవస్థ ఇంటి ముందుకు వచ్చిందని కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయడం, కుల, ఆదాయ, తదితర 11 రకాల ధ్రువీకరణ పత్రాలు ప్రజలకు ఉచితంగా అందించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఏపీ పోర్టల్ ద్వారా 500 రకాల ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా జిల్లాలో 52 వేల మందికి సర్టిఫికెట్లు ఇస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. బాపట్ల మండలంలో గడచిన ఐదు రోజుల్లో 5,500 మందికి సర్టిఫికెట్లు జారీచేశామన్నారు. ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ కోసం ప్రతి సచివాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. యంత్రాంగం మీ గ్రామానికి, మీ ఇంటి వద్దకు వచ్చి అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు.

జగనన్న అమ్మఒడి పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని బాపట్ల మండల ప్రత్యేక అధికారి, డీఈఓ రామారావు కోరారు. కంకటపాలెం గ్రామంలో 1,756 కుటుంబాలు ఉండగా, 1,271 మందిని సంక్షేమ పథకాలకు అర్హులుగా గుర్తించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ జి.రవీంద్ర, ఉప తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో రాధాకృష్ణ, ఎంపీపీ హరిబాబు, సర్పంచ్ అన్నమ్మ, మండలపార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ కొలిక్కి లిగడ్డ చెంచయ్య, వడ్డిముక్కల డేవిడ్, గవిని కృష్ణమూర్తి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపలో సంతోషాలు నింపుతున్న సంక్షేమ పథకాలు

- రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున
- దోనేపూడిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



సంక్షేమ లబ్ధిని వివరించి, వృద్ధురాలి సమస్యలు వింటున్న మంత్రి మేరుగ నాగార్జున

కొల్లూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలితంగా ప్రతి గడపలో సంతోషం విరజిల్లుతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. గురువారం దోనేపూడిలో రెండవ రోజు ఉదయం, సాయంత్రం మంత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల రూపంలో చేకూరుస్తున్న లబ్ధిని వివరించారు. సీఎం వైఎస్ జగన్‌కు రానున్న రోజుల్లో వెన్నుదన్నుగా నిలిచి, తిరిగి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ఊసే లేకుండా అవినీతి, అక్రమాలతో మోసగించి, ప్రభుత్వ ఖజానాను ఆ పార్టీ నాయకులు కొల్లగొట్టారని విమర్శించారు. దోనేపూడి కరకట్ట దిగువున నివసిస్తున్న వారు విద్యుత్తు వైర్లు దిగువకు ఉండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రి తెలిపారు. దోనేపూడి కల్యాణ మండపం సమీపంలో విద్యుత్తు స్తంభాలు అవసరమని స్థానికులు కోరడంతో మంత్రి మేరుగ వెంటనే స్పందించారు. సమస్యను పరిష్కరించాలని విద్యుత్తు శాఖ ఏఈని ఆదేశించారు. వైఎస్సార్ జగనన్న కాలనీ ఇళ్ల స్థలాల్లో మెరకలు తోలించాలని కొందరు కోరడంతో.. వెంటనే ఆ పనులు వరుస క్రమంలో చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు ఇంటూరి ప్రవీణ్, అమిరిశెట్టి శ్రీధర్, సుగ్గున అశోక్, పాలిమట్ల ఆనంద్‌కిశోర్, సర్పంచులు వాగోలు గౌతమి, సూరపనేని వెంకటేశ్వరరావు, శీలం అంకమ్మరావు, వేమూరు మార్కెట్‌యార్డు చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, దోనేపూడి, ఈపూరు సొసైటీ బ్యాంక్ చైర్మన్‌లు నిమ్మగడ్డ శివరామకృష్ణప్రసాద్, సూర్యదేవర రామకృష్ణ, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను విజయవంతం చేయాలి

ఖాజీపాలెం(కర్లపాలెం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో డి.మారుతీ శేషమాంబ తెలిపారు. గురువారం పిట్టలవానిపాలెం మండలంలోని ఖాజీపాలెం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి ధృవీకరణ పత్రాలు అవసరమైన గుర్తించాలన్నారు. ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గ్రామ సర్పంచ్ కె.అనూష, ఈవోపీఆర్డీ పద్మజ, ఎంఎల్‌వో పవన్‌కుమార్, జెసీఎస్ మండల కన్వీనర్ సురేష్, సొసైటీ చైర్మన్ దేవేంద్రరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.